అక్రమాన్ని అక్రమంతో పరిహరించడం సాధ్యమా? అన్యాయానికి, అక్రమానికి గురి అయిన ప్రాణి, పగ తీర్చుకోవాలని ఆరాటపడే ప్రాణి సాధ్యాసాధ్యాలు ఆలోచించడం దుస్తరం. అనుమాన బీజం ఉంకురిస్తేమాత్రం పగ స్థానాన్ని విరక్తి, ద్వేషం స్థానాన్ని కరుణ ఆక్రమించుకొని కర్తవ్యం కనుపించనీయున్న, మరి!

# అర్ధరాత్రి...

నిశ్శబ్దంగా ఉంది. కారుచీకటి భయంకరంగా ఉంది. లోకం అంతా నల్లని బుచ్చితో మూసినట్లు ఉంది. ఆకాశాన నక్షత్రాలు అక్కడక్కడ బుట్టకు ఉన్న చిల్లులలాగ మినుకు మినుకుమని మెరుస్తున్నాయి. ఊరకుక్క ఎక్కడో దూరాన దీనంగా మొరుగు తూంది దీర్ఘంగా. ప్రకృతి అంతా నిద్రాదేవత ఒడిలో కలలు కంటున్నట్లుంది కదలకుండా.

కాళరాత్రి ... కారు మేఘాలు కమ్మిన కాళ రాత్రి కన్య శిరస్సులా ఉంది. ఆకాశం చీలినట్లుగా ఉంది మెరుపు మెరిసినప్పుడల్లా. గాలి రివ్వున వీస్తూంది శబ్దం చేస్తూ. కటిక చీకట్లో గాలి జోరుకు ఊగుతున్న చెట్ల తలలు విరబోసుకున్న పిశాచాల్లా ఉన్నాయి. నిశ్చలమైన కొండలు ప్రకృతి కన్య పమిట వెనక ఉన్న వక్షాల్లా ఉన్నాయి. చినుకులు కూడా పడుతున్నాయి టపటప శబ్దం చేస్తూ.

చీకటి. కటిక చీకటి. కన్ను పొడుచుకున్నా కన రాని చీకటి. పాపానికి ప్రతిరూపమైన పాడు చీకటి. పసివాళ్లు చూస్తే భయపడే పంకిలమైన చీకటి. ఈ చీకట్లోనే ఎందరు అమాయకులు హత్య గావించబడ్డారో! ఎందరు అబలల శీలాలు చెడ్డాయో! ఎందరి ఇళ్ళు దోచుకోబడ్డాయో! పాపా లకు నిలయమైన పరమ పాతకి చీకటి. దుర్మా ర్గులకు ప్రాణసఖి వికటాట్టహాసం చేస్తూ ఒళ్ళు విరుచుకుంటూంది. దాని కాలికింద పడి నలుగు తున్న దేమో! ఊరకుక్క ఇంకా మొరుగుతూనే ఉంది సాగదీస్తూ.

ప్రకృతి ప్రళయతాండవం చేస్తున్న ఆ చీకటి అర్ధరాత్రిలో దీపం వెలుగు కనిపిస్తున్నది ఊరిపొలిమేరలో ఉన్న చిన్న పూరిగుడిసెలోని కిటికీలో గాలి జోరుకు ఆముదపు దీపం రెపరెప లాడుతున్నది. వేలగట్టే ఉన్న ఉట్టి ఇటూ అటూ ఊగుతున్నది గడియారంలోని లోలకంలా కిర్రు కిర్రుమని శబ్దం చేస్తూ. పూరికప్పు మీద చినుకులు పడుతున్నందున చిటపటమని శబ్దం వస్తూంది. అనుకూలమైన వాతావరణం అగుపించినందున ఆగ కుండా అరుస్తున్నాయి కీచురాళ్లు. నక్క కూతలు భీకరంగా వినిపిస్తున్నాయి స్మశానం ఎంతో దూరం కాదని వ్యక్తం చేస్తూ.

గుడిసె... తాటాకుల పూరిగుడిసె. మట్టి గోడల పూరిగుడిసె. పేదరికానికి పట్టుగొమ్మ, దారిద్ర్యానికి దగ్గిర దోవ — ఆ గుడిసె. అందులో ఉన్న ఆముదపు దీపం రెపరెప మంటూనే ఉన్నది గాలి తాకిడికి. దీపం చుట్టూ జివ్వు జివ్వుమని శబ్దం చేస్తూ తిరుగుతున్నది ఒక తూనీగ, చీకట్లోకి పోవడానికి భయపడి! ఆ దీపం వెలుగు గుడిసెలోని చీకటిని పూర్తిగా పారదోలలేని బలహీన స్థితిలో ఉంది ఒక మూలగా.

ఆ వెలుగు ప్రసరించినంతలో రెండు మనుష్యా కారాలు కనిపిస్తున్నాయి. ఒకటి మగ. ఒకటి ఆడ. ఒకటి కోరికలేమీ తీరకనే చిక్కి శల్యమై జీవితం అంతా కుడుపు కూటికోసం పరుల సేవలో క్రుంగి, కృశించింది. రెండవది యౌవనపు తొలిపాదంలో కాలుపెట్టి భావిజీవితాన్ని పగటి కలలతో నింపు కుంటున్నది. ఒకటి తీరని ఆలోచనలతో సతమతమై నిశ్చింతగా నిద్రించలేక తెరవబడిన కళ్ళతో ఉన్నది. రెండవది తీయని కలలలో ఆశాసౌధాలను నిర్మిస్తూ నిశ్చింతగా నిద్రిస్తున్నది. ముసలి ఆకారం మగ. జవ్వని ఆడ తండ్రి కూతురు.

కూతురు నిశ్చింతగా నిద్రపోతున్నది తండ్రి పక్కన. ముసలివాడు నిద్రపోలేక పోతున్నాడు హాయిగా. శ్వాస బరువుగా వదులుతున్నాడు. కళ్ళు నిప్పుకణికల్లా మండుతున్నాయి ఎర్రగా, నిత్యదారి ద్ర్యాన్ని అనుభవించి ముడతలు పడిన ముఖంలో. గడ్డం బాగా పెరిగి ఉంది తెల్లని, నల్లని వెంట్రుకల మిశ్రమంగా. మెల్లిగా పైకి లేచాడు. ముఖం మీద చిందర వందరగా పడుతున్న వెంట్రుకలు పైకి తోశాడు. ఏదో దృఢనిశ్చయానికి వచ్చినట్లు తెలుపుతూంది పిడికిలి బిగించిన కుడిచెయ్యి మెల్లిగా శబ్దం కాకుండా చెండడుగుల్లో చూరు అందుకు న్నాడు. చూరులోకి చెయ్యి పోనిచ్చాడు. గరగర మన్నాయి తాటాకులు. ఏదో వెతుకుతున్నట్లు వేళ్ళు అటూ ఇటూ తాకుతున్నాయి. చెయ్యి వెనక్కు తీశాడు తెల్లని పిడికత్తి ఆ పిడిట్లో ఇమిడి ఉంది కర్క శంగా! పిల్లిలా అడుగులో అడుగు వేసుకుంటూ నెమ్మదిగా దీపం దగ్గిరికి వచ్చాడు. వెనక్కు ఒకసారి చూశాడు, రక్తం నిండిన కళ్లతో. తన ఒక్కగా నొక్క కూతురు, పుట్టగానే తల్లిని పోగొట్టు కున్న కటిక దరిద్రురాలు, తల్లి ప్రేమను చవి చూచేందుకు నోచుకోని అభాగ్యురాలు నిశ్చింతగా నిద్రపోతూంది. మెల్లిగా దీపం ముందు కూర్చు న్నాడు. తూనీగ ఇంకా ఎగురుతూనే ఉంది. చేతి లోని కత్తి దీపం ముందు అటు ఇటు తిప్పాడు. దీపం కాంతిలో తళుక్కుమన్నది ఆ కత్తి, ఆహారం కొరకు ఆరాటపడుతున్నట్లు. అతని శరీరం వయు స్సులో మంచి దృఢమైన దన్నట్లుగా గోచర మౌతూంది అతని కండరాలు చూస్తే. దీపంకన్న అతని ముఖం ఎత్తుగా ఉన్నందున ముక్కు పుటాల నీడ కండ్లమీద పడుతూ, ఆ నీడలోంచి కనిపించే ఎర్రని, నిప్పులు చెలరేగే కళ్ళు భయంకరంగా ఉన్నాయి. అతని వెనక గోడమీద అతని కన్న నాలుగు రెట్లు పెద్దదిగా పడుతున్న అతని నీడ అతనిలో విజృంభించిన రాక్షసత్వాన్ని వ్యక్తపరు స్తున్నది.

వి. వి. సుబ్బారావు

మెల్లిగా పైకి లేచాడు. తలుపు దగ్గిరికి వచ్చాడు




పరాజితులు

ట్లుయుంది. అమ్మగారి దుఃఖం అపను ఎవరికీ శక్యం కాలేదు. ఆమె రూపమే మారిపోయుంది. పిచ్చిచూపులు పడిపోయాయి. వార్త అందిన ప్రభాకరంబాబు పట్నంనుండి వచ్చి తండ్రిగారి ఉత్తర క్రియలు జరిపారు. జమీందారుగారు పోయున దిగులుతో అమ్మగారు ఎవరితోను మాట్లాడడం లేదు. భోజనం బొత్తిగా మానివేసింది. ఎప్పుడూ ఏదో ఆలోచన, ఎక్కడో చూసే వెర్రిచూపులు. కొన్నాళ్ల అలా ఉండి, ఒకరోజు ఆమెకూడా అందరినీ వదిలి అనంత వాయువుల్లో కలిసిపోయుంది.

ఆనాటినుండి ప్రభాకరం జమీందారు ప్రభాకరం అయ్యాడు. ప్రభాకరంబాబు ప్రభుత్వం వచ్చినప్పటినుండి తల్లి తండ్రులు పెట్టిన వెనకటి సంప్రదాయాలు ఒక్కొక్కటే వెనక్కి పోయాయి. మద్రాసులోని బాబుగారి స్నేహితులంతా ఇక్కడికి వచ్చి మకాం వేశారు, నర్తకి మంజరితో సహా. ఇప్పుడు భవనంలో ఆటలు, పాటలు, అల్లరి ప్రారంభమయ్యాయి. భవనం అంతా గుప్పుమన్నది బ్రాంది వాసనతో. ప్రతివారు తాగి తూలుతూ ఒళ్లు తెలియకుండా ప్రవర్తించడం ప్రారంభించారు. పాత నౌకర్లు ఒక్కొక్కరే పని మానేశారు. బాబుగారు ఎప్పుడూ గుర్రపు పందాలకోసం మద్రాసు వెళ్లేవారు. ప్రభుత్వం మారింది. పరిస్థితులు మారాయి. మానమర్యాదలు ఉన్నవా డెవడూ ఈ జమీలో ఉద్యోగం చెయ్యడు. కాని, తాను పెద్దజమీందారుగారికి ఇచ్చిన మాటకోసం పడి ఉండక తప్పలేదు. ఆఖరుకు పాత నౌకర్లలో మిగిలింది తనొక్కడే. అన్ని పనులు తనే చూస్తున్నాడు.

ఆ రోజు తాను ఒంట్లో కులాసాగా లేక జమీందారు గారింటికి పనికి వెళ్లలేకపోయాడు. తలపోటు, ఒళ్లంతా నొప్పులు. జ్వరం కూడా వస్తున్నట్లుంది. కాని, తను వెళ్లకపోతే ప్రభాకరం బాబు పని చూడటానికి వేరెవరూ అక్కడ లేరు. ఉదయం లేచి టూత్‌పేస్టు అందించడం మొదలుకొని రాత్రి పక్కలు వేసి లైటు ఆర్పేవరకు తనే అన్ని పనులు చూసుకోవాలి. కాని, తను వెళ్లలేని పరిస్థితిలో ఉన్నాడు. అందువల్ల తన కూతురు గౌరిని పంపించాడు, బాబుగారి పని చూచి రమ్మని. గౌరి తన ఒక్కగానొక్క కూతురు. తల్లిలేని బిడ్డ. అమాయికురాలు. ఎన్నడూ గడప దాటి ఎరగనిది. యుక్త వయస్కురాలు. తాను ప్రాణానికి ప్రాణంగా చూసుకుంటున్న బిడ్డ. గౌరిని తాను ఎన్నడూ బయటికి పంపలేదు. కాని, ఇవాళ తప్పలేదు. తన పని చేసివస్తే బాబుగారికి ఇబ్బంది ఉండదని వెళ్లి రమ్మన్నాడు. మొదట గౌరి 'అమ్మో! నేను వెళ్లను, నాన్నా! జమీందారు గారంటే నాకు భయం. ఆ పెద్దపెద్ద ఇళ్లు చూస్తే నా గుండె దడదడ లాడుతుంది'' అని అన్నది, ఎన్నడూ జమీందారుగారిని కాని, వాళ్ళ భవనాలుకాని చూసి ఎరగని గౌరి. కాని తనే సర్ది, ''ఏం భయం లేదమ్మా! జమీందారుగారంటే మనలాంటి మనిషే కదా! అక్కడ నిన్ను ఎవ్వరూ ఏమీ అనరు. ఏం భయపడవద్దు. చూడమ్మా! మనం జమీందారుగారి ఉప్పు పులుసూ తింటున్నాం. ఇవాళ నాకు బాగాలేదని పని మానేసి వాళ్లని ఇబ్బంది పెట్టడం బాగుంటుందా? చూడు, జమీందారుగారంటే తండ్రితో సమానం. నీకేం భయం లేదు. ఈ ఒక్క రోజు నా పని నువ్వు చేసిరా. మా అమ్మవు కదూ!'' అని బుజ్జగించి చెప్పేటప్పటికి గౌరి మెత్తబడి ఒప్పుకుని జమీందారుగారి ఇంటికి బయలుదేరి వెళ్లింది.

జ్వరం ఎక్కువైందేమో చలి ఎక్కువగా ఉండింది. ఒక ఎండిన తాటాకుతో చలిమంట వేసుకున్నాడు. మంట దగ్గిర ఉన్నంతవరకు చలి కాచుకున్నాడు. కాని, మంట ఆరిపోగానే చలి విపరీతమైంది. పేగులు కూడా వణికిపోతున్నాయి చలిదెబ్బకు. దుప్పటీ కప్పుకుని ముడుచుకుని పడుకున్నాడు. కాని, చలి ఆగలేదు. అలాగే వణుకుతూ మూలుగుతూ పడుకున్నాడు తను. గౌరి వస్తే బాగుండును. కాస్త వేడిగా గంజి కాచి ఇస్తే తాగితే ఈ చలిబాధ కొంచెం తగ్గవచ్చు ననుకున్నాడు. కాని, 'గౌరి అప్పుడే వస్తుందా? మామూలుగా పనిచేసే తనకే పనంతా అయ్యేటప్పటికి రాత్రి పొద్దుపోతుందేది. మరి ఇంతకుముందే వెళ్ళిన గౌరి ఇప్పుడప్పుడే వస్తుందా?' అనుకున్నాడు. ఇందాకా తను తాగి ఆర్పివేసిన బీడీముక్కకోసం తడిమాడు, అది తాగితేనైనా కాస్త చలి ఆగుతుందేమోనని. తలకింద పెట్టింది అలాగే ఉంది. తీసి ముట్టించాడు. బీడీ దమ్ము కొడుతూంటే తనకు ఎన్నో ఆలోచనలు పోతున్నాయి.

గౌరికి ఈ సంవత్సరమైనా పెళ్ళి చేయాలనుకున్నాడు. మంచి సంబంధం ఇప్పటినుండే చూడాలి. గౌరి బంగారు బొమ్మలాంటి పిల్ల. అదృష్టం గల తల్లి. ఇంటి పనంతా చక్కగా చేస్తుంది. కాయకష్టం చేసి, నిజాయితీగా బ్రతికేవాడికి గౌరిని ఇచ్చి పెళ్ళి చేయాలి. దాన్ని పెళ్ళి చేసుకునే అదృష్టం ఎవరికుందో గాని బాగా సుఖపడిపోతాడు. పెళ్ళంటే మాటలా! ఎంత డబ్బు కావాలి! ఎంత తతంగం జరపాలి! ఈ రోజుల్లో ప్రతివారు కట్నం అడుగుతున్నారు ముందు. అయినా గౌరి ఒక్కగా నొక్క కూతురు ఎంత కష్టపడి అయినా దాని పెళ్ళి బ్రహ్మాండంగా చేసి, దాని ముద్దూ ముచ్చటా చూడాలి. దాని పెళ్ళిఘడియలు ముందుపడి, సంబంధం కుదరాలే గాని జమీందారుగారి దగ్గిరికెళ్ళి తను ''బాబుగారూ! నా కూతురికి పెళ్ళి కుదిరింది. తమ నీడన బ్రతికినవాణ్ణి. తమ సల్లని సూపు మామీదుంచి, ఏమైనా సహాయం చేస్తే గాని దాని పెళ్ళి కాదు'' అని దండంబెట్టి మనవి చేసుకుంటే ఎంత సహాయం అయినా చేస్తాడు. ఈ మాటలు మనస్సులో అనుకుంటుండే సమయానికి రామమందిరంలో వాయించిన మంగళవాద్యాలు వినిపించాయి తనకు శ్రావ్యంగా. అదే శుభసూచకంగా భావించి తను సంబరపడుతున్నాడు. ఈ ఆలోచనలతో ఎంత కాలం జరిగింది గమనించలేదు. ఇంతలో తలుపు తటాలున తెరుచుకుంది. వెంటనే గౌరి తూలుతూ వచ్చి తనవద్ద పడింది. పట్టుకున్నాడుతను. అప్పుడు సూర్యాస్తమయం కాబోతున్నది. ఇంట్లో మసకమసగ్గా ఉంది వెలుతురు. ఆ వెలుతురులో ఆశ్చర్యంగా చూశాడు గౌరి వైపు. కట్టుచీరంతా నలిగి, అక్కడక్కడా చినిగిపోయింది. జుట్టు ఊడిపోయి, రేగిపోయి ఉంది. ఒళ్ళంతా గోళ్ళతో రక్కిన గాట్లు కనిపించాయి. ముఖమంతా వాడిపోయి చెమట పట్టి ఉంది. బుగ్గలు, పెదవులు గాట్లు పడి, కొద్దిగా రక్తం కూడా కారుతూంది. మనిషి అలిసిపోయి ఉంది. ఆయాసపడుతూంది. తన కేమీ అర్థం కాలేదు. ఇందాక బంగారు బొమ్మలాగ సింగారించుకొని, గంతులు వేస్తూ హుషారుగా వెళ్లిన గౌరి ఇంతలో ఇట్లా అయిపోయిందేమా అని ఆలోచించాడు. గౌరి తన భుజంమీద వాలిపడి ఉంది మగతగా. ఏమీ మాట్లాడే స్థితిలో లేదు, పలకరించినా. ఇంకా ఆయాసపడుతూనే ఉంది. తనే మెల్లిగా పిలిచాడు, ''గౌరీ! అమ్మా, గౌరీ!'' అని. ''ఆఁ'' అన్నది ఎక్కడో నూతిలోనుండి పలికినట్లు 'హీన స్వరంతో. ''ఏమిటమ్మా, ఇది? అలా ఉన్నావేం? ఏం జరిగిందో చెప్పు, తల్లీ!'' అని బుజ్జగించి అడిగాడు. గౌరి తనవైపు బరువుగా కళ్లెత్తిచూసి గొల్లుమని ఏడ్చింది. తన కేమీ అర్థం కాలేదు. అయినా గౌరి తల నిమురుతూ, ''ఏం భయం లేదమ్మా? ఏం జరిగిందో నాతో చెప్పు'' అని నెమ్మదిగా అడిగాడు. దానికి గౌరి ఏడుస్తూ, ఆయాసపడుతూనే జవాబిచ్చింది. ఆమె చెప్పిన దాని సారాంశం ఇది:

గౌరి జమీందారుగారింటికి వెళ్లేటప్పటికి అంతా నిశ్శబ్దంగా ఉన్నదట. ఎక్కడ జనసంచారమే లేదు. ఒక గదిలో గరగరమని రేడియో పెడుతున్న శబ్దం విని అక్కడికి వెళ్ళిందట. రేడియో ముందు ప్రభాకరంబాబు కూర్చుని తప్పతాగి ఒళ్ళు తెలియని స్థితిలో రేడియో పెడుతున్నాడట తూలుతూ. కాని, ఒక్క స్టేషన్ కూడా అందక రేడియో గరగర మంటున్నదట. గౌరి అక్కడికి వెళ్ళేటప్పటికి ప్రభాకరంబాబు గౌరిని చూసి ''ఎవరు నువ్వు?'' అని అడిగాడట. దానికి గౌరి ''హా నౌఖరు రంగన్న కూతుర్ని'' అని చెప్పిందట. ''పని మనిషి కూతురివైనా పసందుగా ఉన్నావు'' అని తన వైపు పైనుండి కిందకు ఒక్కసారి మత్తుగా చూసి, చిరునవ్వు నవ్వి ''ఇంత అందమైన కూతురు తనకుందని రంగన్న ఒక్కసారికూడా నాతో చెప్పలేదే'' అని గొణుక్కున్నాడట. ''నన్నేం చెయ్యమంటారు, బాబూ?'' అని గౌరి అడిగితే ''ఏం చేస్తావ్?'' అని ప్రభాకరం బాబు అడిగాడట నిర్లక్ష్యంగా. ''అన్ని పనులు చేస్తాను, బాబూ'' అని వినయంగా సమాధానం చెప్పిందట గౌరి. ''అయితే నేను చెప్పిన పని చేస్తావా?'' అని అడిగాడట, గౌరివైపు కోరగా చూస్తూ. ''నేను ఇక్కడికి వచ్చింది అందుకేగా, బాబూ'' అని జవాబిచ్చిందట గౌరి. ''అయితే ఇలా రా'' అని పిలిచాడట ప్రభాకరంబాబు లేవబోతూ తూలి. గౌరి లోపలికి వచ్చింది. ప్రభాకరం ఆమె చెయ్యి పట్టుకున్నాడు. గౌరి విదిలించింది గాని ప్రభాకరం విడవలేదు. అరిచినా

మనం ఎప్పుడూ జీవించము. జీవించాలని ఎల్లప్పుడూ ఆశిస్తూ ఉంటాము.

—పాస్కల్


(తరువాయి 37 వ పేజీలో)

అనన్య సామాన్య ప్రచారంగల తెలుగు వారపత్రిక
ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక

ఐటెక్స్
సౌందర్యదోహదములు
★ ఐటెక్స్ (కాటుక)
★ ఐటెక్స్ బిందీ
★ ఐటెక్స్ కుంకుం పేస్టు
తయారుచేసినవారు:
అరవింద్ లేబరెటరీస్
పో. బా. 1415 మద్రాసు-17




పెద్దలకు మాత్రమే!!
దాంపత్య జీవితంలోని బలహీనత గూర్చి మీరు చింతపడవద్దు
జీవన స్పెషల్



రుచియైన ఆయుర్వేద టానిక్, ఉత్తమ గుణములు కలది. కోల్పోయిన శక్తిని చేకూర్చి మీ దాంపత్య జీవితాన్ని ఆనందమయం చేస్తుంది. స్త్రీలు ప్రసవానంతరం "జీవన స్పెషల్" సేవించిన, యవ్వనవతులుగా ఉందురు.

**ఎక్కువ ఫలితానికి:**
పాలు వాడటం మంచిది—కావలసినంత దేహవ్యాయామం చేయవలెను—గుడ్లు వాడరాదు.

**ముఖ్య గమనిక:** జీవనస్పెషల్ మీదేహాన్ని తొందరగా పోషించు శక్తిగలది కావున మూడు వారములు సేవించిన తర్వాత ఒక వారంరోజులు మానివేయుట చాలా అవసరం. లేనియెడల లావై పొదురు లేక దాంపత్య వాంఛ అధిక మగును. ఆరోగ్యం, బలంచేకూరిన వెంటనే మాని వేయవలెను. 450 గ్రాముల ప్యాకింగ్‌లో లభించును ధర రు. 10/—ప్యాకింగు, పోస్టేజి అదనం.

మేము క్రొత్తగా ప్రవేశపెట్టినది - "అమృతలేపనం"
"జీవన స్పెషల్"కు తోడు మిక్కిలి పటువైనది. 25 మి. లీ. సీసా 1కి రు 10/—లు నికరం. ఉచిత లిటరేచరకు వ్రాయం[illegible] విలువ అడ్వాన్సుగా ఆర్డరతో పంపవలెను మిగిలినది వి. పి. పి. మీద చెల్లించవలెను [illegible] అడ్రసుకు పంపవలెను
ఉత్తరములన్నియు ఇంగ్లీషులోనే వ్రాయవలెను.

**Manager, Jeevamritham Oushada Sala,**
**CALICUT-1, (S. INDIA)**
Chief Physician: **Dr. K N. RAMDAS.** Phone 3607 & 241[illegible]
షరా: [illegible] ఆంధ్రప్రదేశ్ మధ్యప్రదేశ్. [illegible] అన్ని టౌన్లలో సాకిసలు కావలెను [illegible] నిబంధనలకు వ్రాయండి

# పరాజితులు

అప్పటికి తాను తెప్పరిల్లాడు. తాను కొంచెంసేపట్లో ఎంత ఘోరం చేయబోయాడు! అతనిలోని మానవత్వం మేలుకొని హెచ్చరించింది. 'ఘోరం ఏమీ కాదు. నీవుమాత్రం మానవుడివి కాదా? నీలోనూ మానవత్వం లేదా? నీ బిడ్డను, నీ ఒక్కగా నొక్క కూతురి జీవితాన్ని నాశనం చేసి, నిశ్చింతగా నిద్రిస్తున్న ఈ దుర్మార్గుణ్ణి చంపటం పాపం ఎన్నటికీ కాదు. నీ బిడ్డ జీవితం పతనమై నీ ముందు నిలబడితే నీవు సహించి ఊరుకోగలవా? జీవితాంతం ఎదలోని ఆ బాధతో ఏడుస్తూ గడుపుతావా? అంత పౌరుషం లేనివాడివి నీవు చచ్చి నన్ను చంపడం మంచిది!' అని కొరడాతో కొట్టినట్టు చెప్పింది. 'అవును. నీవు చెప్పేదే నిజం! నేను బలహీనుణ్ణి. నేను ఈ పాపం నా చేతులతో చెయ్యలేను. నాకా శక్తి లేదు. అటు గౌరిని చూస్తూ బ్రతకలేను. ఆ సహనం నాలో లేదు. నా చేతులు నేనిచ్చిన మాటతో కట్టబడ్డాయి. కనక నీవు చెప్పిన పని చెయ్యడమే ఉత్తమం. బ్రతికి ఉంటేనే బాధలన్నీ. కళ్లు మూసుకుంటే కాలగర్భంలో కలిసిపోతాము' అనుకున్నాడు నిబ్బరంగా.

మెల్లిగా బైటపడ్డాడు. బైట చినుకులు పడుతూనే ఉన్నాయి ఇంకా. ఇంతసేపు మేడలో ఉన్నందున తడిసిన ఒళ్లంతా ఆరిపోయింది. ఇప్పుడు మళ్లీ చినుకులు పడేటప్పటికి చలిగా ఉంది. చలిగాలి రివ్వున వీస్తూంది. దూరంగా గూడ్సుబండి కాబోలు పోతున్నట్లుంది కూత కూసుకుంటూ. ప్రహరీగోడ దూకి బైట పడ్డాడు. ఆకాశం వైపు చూశాడు. నల్లని కారు మేఘాలు దట్టంగా కమ్ముకుని ఉన్నాయి. ఊరిలో పోయిన కరెంటు లైట్లు ఇంకా రాలేదు. బజారులన్నీ చీకటిగానే ఉన్నాయి. గోడవెంబడి నడిచాడు. గుడ్లగూబ కాబోలు గోడమీద ఉండి తనను చూసి రివ్వున ఎగిరిపోయింది శబ్దం చేసుకుంటూ. 'ఈ దారిన పోగూడదు. ఎప్పుడూ ఆ బైరాగివాడు గంజాయి దమ్ము లాగుతూ, కాలజ్ఞానం పాడుకుంటూ మేలుకునే ఉంటాడు, ఆ పాడుబడ్డ చావిడి దగ్గిర. తనను చూస్తే గుర్తుపడతాడు. వెనక సందుగుండా బయలుదేరాడు.

కొంతదూరం చెట్లకిందనే వచ్చాడు, మెరుపు కాంతిలో కూడా కనబడతానేమోనని. కసాయి అంగడి వద్దకు వచ్చేటప్పటికి లోపలినుండి మేకగొంతు దీనంగా వినిపించింది, దీర్ఘంగా అరుస్తూ. బహుశా దానిని కొయ్యబోతున్నట్లున్నారు కసాయివాళ్లు. ఈ లోకంలో బ్రతికిఉండాలని దానికెంత తాపత్రయం! బయట కట్టేసిఉన్న మిగిలిన పొట్టేళ్లు, మేకపోతులు వాటి ముందు ఉన్న గడ్డి మేస్తున్నాయి. పాపం వాటికేం తెలుసు, తాముకూడా కాసేపటికి ఈ లోకం విడిచి పోతున్నామని? కసాయి అంగడి దాటాడు తొందరగా ఎవరైనా గమనిస్తారేమోనని. మళ్లా వెనక్కి చూశాడు. ఇంకొక మేకను మెడతాడు పట్టుకుని లాక్కుపోతున్నట్లు కనిపించింది చీకట్లో లీలగా. మేకమాత్రం అరుస్తున్నది. గబగబా అడుగులువేసి రైలుకట్ట ఎక్కి హమ్మయ్య

అనుకున్నాడు, ఎవరూ చూడలేదు అనుకుని.

రైలుకట్ట వెంబడి కొంతదూరం పోయాడు. చీకట్లో ఎదురు రాళ్లు కొట్టుకొని బాధ పెట్టాయి. అయినా ఈ బాధ ఎంతసేపు. ఈ ప్రాణం ఈ బొందిలో ఉన్నంతవరకే గదా. తరవాత ఈ శరీరాన్ని ముక్కలుగా కోసినా ఎవరికి తెలుస్తుంది బాధ? చావ సిద్ధమైన వాడికి రాళ్లబాధ ఎంత? లెక్కచెయ్యకుండానే ముందుకు సాగాడు. ఎక్కడో రైలుకట్ట వెంబడే కుక్క మూలుగు వినిపించింది బాధగా. కాని ఎక్కడా కనిపించలేదు చీకట్లో. నడిచేకొద్దీ మూలుగు దగ్గిరగా అవుతున్నది. కాని కనిపించడంలేదు. మెరుపు మెరిసినప్పుడల్లా తళుక్కుమని రైలుపట్టాలు కనిపిస్తున్నాయి పొడుగ్గా. కాలికింద ఏదో పడ్డట్లనిపించింది మెత్తగా. ఇందాకటి నుండి మూలిగేకుక్క—తనకాలుపడిబాధ పెట్టిందేమో—మొరిగింది హీనంగా. కాని ఇక్కడ దాని మొర ఆలకించే వాడెవడు? వంగి చూశాడు. కాళ్లు తెగి ఉన్నాయి కుక్కకు. ఇందాక పోయిన గూడ్సుబండికింద పడి ఉంటుంది అనుకున్నాడు. రైలుకిందపడి చచ్చిన ఏదో జంతువును తినడానికి వచ్చిఉంటుంది. కడుపు నిండా తిండి దొరికిందన్న ఆనందంతో మైమరిచి తినబోయిందేమో, రైలు వచ్చేదికూడా గమనించకుండా రైలుకింద పడింది. కాసేపు అలాగే మూలుగుతుంది. తరవాత బాధతో చచ్చిపోతుంది. తనకన్నా అదే ఎంతో మేలు అనిపించింది. తనుకూడా కళ్లు మూసుకుని రైలుకింద తల పెడితే ఇంతటితో అన్ని బాధలూ వదిలిపోతాయి సునాయాసంగా. కాని, రైలు ఇప్పుడే వెళ్లింది. ఇక ఇప్పుడప్పుడే రాదు. భగవంతుడు కూడా బాగా పరీక్ష పెడతాడు.

రైలుకట్ట దాటాడు. ఊరవతల తోపులో పాడుబడ్డ కలుగోళమ్మ దేవాలయం కనిపిస్తోంది నల్లగా. మంచి స్థలం అనుకున్నాడు. పట్టపగలే అక్కడికి పోవాలంటే భయపడతారు జనం. కాని చావుకు తెగించిన వాడికి చలిబాధ ఎంత? అనిపించింది. దారిలో అంతటా ముళ్లు. ఎవరైనా ఆ దారివెంబడి నడిస్తేగా చదునుగా ఉండడానికి? ఏదో పరపరమని పాకిపోయింది తన కాలి దగ్గిరనుండి. బహుశా పామై ఉంటుంది. దేవాలయం చేరాడు. చుట్టూ పెద్ద తోపు. ఎన్నో తరాలనాటి పెద్దపెద్ద చెట్లు. చెట్లనిండా గబ్బిలాలు వేలాడుతున్నాయి. పగలే చీకటిగాఉండే ప్రదేశం అది. హోరుమంటూ చెట్లు ఊగుతున్నాయి శబ్దంచేస్తూ. అక్కడికి స్మశానం చాలా దగ్గిర. ఏ అభాగ్యుణ్ణో చనిపోతే కాల్చి వేశారేమో, వర్షానికి ఆ కాష్ఠం పూర్తిగా కాలక, చెడు వాసన ఆ పరిసరాలలో అంతటా చుట్టుకొని ఉంది. దేవాలయం లోపలకు వెళ్లాడు. ద్వారబంధానికి అల్లుకున్న సాలెగూళ్లన్నీ ముఖానికి తగులుకున్నాయి. తుడుచుకున్నాడు. లోపల ప్రవేశించాడు. లోపలఉన్న గబ్బిలాలన్నీ పారిపోయాయి మనిషి అలికిడి విని. కలుగోళమ్మకు దణ్ణం పెట్టాడు, తన తప్పులన్నీ క్షమించమని. ఈ పరిస్థితిలో తాను ఇంతకన్నా ఏమి చెయ్యలేని అసమర్థుడనని లెంపలు వేసుకున్నాడు. దేవాలయం లోపల అంతా గబ్బిలాల వాసన కొడుతూంది. బయటికి వచ్చాడు. మళ్లీ గబ్బిలాలన్నీ లోపలికి వెళ్లాయి జోరుగా.

దేవాలయం వెనకవైపు వెళ్లాడు. పాడుబడ్డ బావి ఉంది. దగ్గిరికి వెళ్లాడు. బావిలో అరుస్తున్న కప్పల శబ్దం ఎక్కడో పాతాళంలోనించి వినిపిస్తోంది బకబకమంటూ. తొంగి చూశాడు. బావి చాలా లోతుగా ఉంది. మృత్యుదేవత తెరిచిన నోరులా ఉంది లోతుగా. కళ్లు మూసుకొని దభాలున దూకితే చాలు, ఇక బైటికి రాలేడు. ఇక్కడికి వచ్చి, చచ్చినవాణ్ణి తెలుసుకోవడం ఎవరితరంకూడా కాదు. ఇదే అన్నివిధాలా అనువైన స్థలం అని నిర్ణయించుకున్నాడు. గిలక పట్టుకుని గట్టుమీదికి ఎక్కాడు. తుప్పుపట్టిన గిలక గరగరమంది మృత్యుదేవత ఇకిలించినట్టు. గట్టుమీద నిలబడ్డాడు నిశ్చలంగా. తాను ఎక్కడ పుట్టాడో! ఎక్కడ పెరిగాడో! ఇక్కడ తన చావు వ్రాసిపెట్టినట్లుంది బ్రహ్మదేవుడు. ఎంత జాగ్రత్తగా పోషించుకున్నాడో తన శరీరాన్ని ఈనాడు పాడుబడ్డ బావికి అర్పించవలసివచ్చింది. విధికృతాన్ని ఎవడు తప్పించగలడు? పుట్టిన తరవాత తన తల్లిదండ్రులు చిన్నవయసులోనే చనిపోయారు. ఆనాటినుండి తను ఎన్నో కష్టాలు పడ్డాడు. కాలం గడిపాడు. ఇంతవాడయ్యాడు. ఈనాటి వరకు కొంచెమయినా సుఖమెరగని జన్మ తనది. కళ్ల వెంబడి నీళ్లు వచ్చాయి, వెనుకటి విషయాలు జ్ఞాపకం వచ్చేటప్పటికి. కన్నీళ్లు తుడుచుకున్నాడు. ఛీ, తను బేలనౌతున్నాననుకున్నాడు. ఆలోచనలు కట్టిపెట్టడం కోసం చిన్నగా దగ్గాడు. బావిలోనుంచి ప్రతిధ్వని వినిపించింది తన దగ్గుకు, త్వరగా దూకమన్నట్లు. చిన్నగా నవ్వుకున్నాడు, ప్రకృతికూడా తనకు తగిన ప్రోత్సాహం ఇస్తున్నందుకు.

దూకుతాడు! దూకకేం చేస్తాడు? తల్లి పోయేటప్పటికి గారి సంవత్సరం బిడ్డ. తన కూతురుకోసం అష్టకష్టాలు పడ్డాడు. పెంచి పెద్దదాన్ని చేశాడు. పెళ్లి చెయ్యాలనుకుని ఆశపడ్డాడు. ముద్దబంతిపూవులాంటి తన బిడ్డ, ఏ పాపం ఎరగని అమాయికురాలు, లోకం పోకడ తెలియని లేతవయసుది ధనమదాంధుని దౌర్జన్యానికి, కామాంధుని కావరానికి బలి అయింది. పుష్పించి, పరిమళం వెదజల్లవలసిన ఆమె జీవిత కుసుమానికి రెక్కలు రాలిపోయాయి. ఆ పువ్వు నెవ్వరు తాకరు. ఆఘ్రాతపుష్పం అది. ఎవ్వరికీ పనికిరాదు. ఆమె తన ఎదురుగా ఉంటే ఆరని కుంపటి ఎదమీద ఉన్నట్లే. ఆబాధ, వేదన నిత్యం తను చూడలేడు. సంఘం ఆమెను వేలెత్తి చూపుతుంది. వెర్రిమాటలంటుంది. ఎగతాళి చేస్తుంది. అది చూసి తను భరించలేడు. తమబోటి బీదలకు భగవంతుడిచ్చిన ఆస్తి మానధనం. అదే కొల్లగొట్టబడినప్పుడు సంఘంలో తనకు స్థానం లేదు. అందుకే కళ్లు మూసుకునిఊరవతల పాడుబడ్డ బావిలో పడితే, ఇక ఏమీ చూడవలసిన అవసరమే కలగదు.

ఇప్పటికే తను చాలా ఆలస్యం చేసినట్లుంది. మరొకసారి కిందికి చూశాడు. అగాధమైన బావి—గట్టుమీద తను కళ్లు మూసుకుని కాళ్ల పట్టు తప్పిస్తే— తనకూ ఈ లోకానికీ ఋణం తీరిపోతుంది. ఎంత విచిత్రమైనదీ మానవజీవితం! తన చేతులారా తన నిండు జీవితాన్ని ముగించుకోవలసివచ్చినంత పాతకం మరొకటి ఉండబోదు. అందుకే ఆత్మహత్య మహాపాపం అన్నారు పెద్దలు. ఏమిటీ వేదాంతధోరణి? తనకే ఆశ్చర్యం వేసింది. ఆలోచనలు కట్టిపెట్టాడు, దూకడానికి సిద్ధపడి. కాని మళ్లీ ఆలోచన.

తాను చనిపోతే తన బిడ్డ ఏమౌతుంది? ఒంటరి






క్రుషెన్ సాల్టులు
తీసుకోండి
వీటితో
మీ ఆకలి
అధికమగును




క్రుషెన్ సాల్టుల 7 విధముల పని మిమ్ము స్వస్థతగా నుంచును!

నికోలస్ వారి (N) తయారు
నాణ్యతకు మరియు శుద్ధతకు మీకు గ్యారంటీ కలదు
KS.G.4.TEL

మీ ఆహారమును
ఆరోగ్య ప్రదంగా
Meghdoot రాగి
అడుగు భాగములుగల
స్టెయిన్ లెస్ స్టీల్
పాత్రలలో వండుకోండి!



● రాగి అడుగు భాగములతో
ఆహారము కాలిపోదు, మాడిపోదు.
● అవి వేడిని సమముగా వ్యాపించేలా
చేస్తాయి.
● వాటిని శుభ్రపరచుట, శుభ్రముగా
ఉంచుట సులభము...కడిగి
తుడిచివేస్తే చాలును!

రాగి అడుగు భాగములుగల స్టెయిన్ లెస్ స్టీల్ పాత్రలు వంటకు అత్యుత్తమమైనవి. అంతేకాక అవి ఒక జీవితకాలం మన్నుతాయి. వాటిని నేడే కొనండి. వాటితో వండడము సరదాగా వుంటుంది ... శుభ్రము చేయడము ఎంతో తేలిక!
మీ ప్రాంతములోని ప్రసిద్ధ పాత్రల దుకాణములన్నిటిలోను లభించును.

మహాలక్ష్మి మెటల్ ఇండస్ట్రీస్
192 బి, పంజారిపోల్ రోడ్, బొంబాయి-4 ఫోన్ 334036, 335473.
ఈ ట్రేడ్ మార్క్ కోసం చూడండి Meghdoot

LPE Aiyars / 3 TEL

# పరాజితులు

దౌతుంది. ఒంటరిదాన్ని, అందులోవయసులో ఉన్న ఆడదాన్ని ఈ సంఘం బ్రతకనిస్తుందా? వెంటాడి వేటాడి, దాని నిండు జీవితంమీద నడిచిపోతుంది. తను ఒక్కర్తే ఎంతని సంఘాన్ని ఎదిరించి నిలవగలదు? అంత ధైర్యం, నిబ్బరం తన బిడ్డకున్నదా? లేదు! అసలే అమాయకురాలు. ఏమీ ఎరగని వయసు. ఈ లోకంలో తన బిడ్డనొక్కదాన్నే ఒంటరిగా చేసిపోవడం తండ్రి అయిన తనకు న్యాయమేనా? తండ్రిచాటు బిడ్డనే తాకిన ఈ లోకంలో ఒంటరి ఆడదాన్ని వదిలివెళ్లడం కాకుల గుంపులో కోకిల పడ్డట్లేగా? ఆనాడు అవస్థల పాలై తన బిడ్డ ఆక్రోశిస్తే ఎవరు ఓదారుస్తారు? "నాన్నా! నన్ను ఒంటరిదాన్ని చేసి నీవు నీదారి చూసుకుంటావా? నన్నెట్లా బ్రతకమంటావు ఈ పాడు ప్రపంచంలో? ఈ కుళ్లు సంఘపు కళ్లనుండి నేనెట్లా తప్పించుకు తిరగగలను?" అని రోదిస్తే ఎవరు ఆలకిస్తారు ఆమె మొర? ఇంకా నవ్వుతారు. వెక్కిరిస్తారు. వెనకనుండి ఎగతాళి చేస్తారు. లేదు. తన బిడ్డ అలా అనాథ కావడానికి వీలులేదు. పదహారేళ్ళ ప్రాణంతో సమానంగా పెంచిన తన బిడ్డను తన చేతులారా పతితను చెయ్యలేడు. ఉద్రేకంతో ఊగిపోయాడు. కాలికింది ఇటికపెళ్ల ఊడి బావిలో పడ్డదేమో, పెద్దగా శబ్దం వచ్చింది బావిలోనుండి, "దూకు! చూస్తావేం?" అన్నట్లు. 'లేదు. నేను దూకను.' బావి గట్టుమీద నుండి నేలమీదికి దిగాడు· పరిగెత్తుకుని వెళ్లి కలుగోళమ్మ కాళ్లమీద పడి దణ్ణం పెట్టాడు. తను చెయ్యబోయిన తప్పు క్షమించమని వేడుకొన్నాడు.

ఇంటిదారి పట్టాడు. ఇందాక రైలుపట్టాల వెంబడి వచ్చేటప్పుడు ఎదురు రాళ్లు కొట్టుకుని తగిలినగాయాలు ఇప్పుడు బాధపెట్టసాగాయి. బ్రతుకుమీద ఆశ వదిలిపెట్టినప్పుడు ఏమీ లక్ష్యపెట్టలేదు తను. ఇప్పుడు జీవితంమీద తీపి కలిగేటప్పటికి గాయాల బాధ తెలుస్తున్నది· తోపు దాటేటప్పుడు చీకటిలో దారి తెలియలేదు. తప్పుదారి పట్టాడు. అన్నీ మున్నే తన బ్రతుకుబాటలోలాగ. మెల్లిగా తోపుదాటి చెరువు కట్ట ఎక్కాడు. కట్టవెంబడి వెడితే తన ఇల్లు దగ్గిరే. చెరువులో చేపలు కాబోలు ఎగిరెగిరి పడుతున్నాయి బుడుంగుమని. కప్పలు వాటి ధోరణిలో అరుస్తూనే ఉన్నాయి ఆపకుండా. ఫ్రులుగుపారే శబ్దం దూరంగా వినిపిస్తూంది స్పష్టంగా. చినుకులు పడటం తగ్గింది. మేఘాలుకూడా పంచబడుతున్నాయి. చెరువుమీది గాలి చల్లగా తగిలి ఎక్కువగా చలి వేస్తున్నది. కీచురాళ్లకు అంత గొంతు ఎందుకు పెట్టాడోగాని భగవంతుడు, చెవులు గింగుర్లెత్తుతున్నాయి. మేక ఒకటి మంద తప్పించుకుందేమో ఒక్కటే అరుస్తూ తిరుగుతున్నది దారి తెలియక.

ఆలోచనలతో చాలాదూరం నడిచి వచ్చేశాడు. ఇల్లు దగ్గిర పడింది. కట్ట దిగి నీళ్లలో నడిస్తే అడ్డదారి చాలా దగ్గిర. కొంచెం దూరంలో తన గుడిసె కనిపిస్తూంది గుర్తుగా. అది గుడిసె కాదు—తనపాలిట ఒక గుడి! ఆ గుడిసెలోనే తను ఒక ఇంటివాడయ్యాడు. సంతోషంగా సంసారం చేశాడు. ఒక బిడ్డతండ్రి

అయ్యాడు. ఆనందించాడు. సంవత్సరం తిరగకముందె తన భార్యను పోగొట్టుకున్నాడు. ఆబాధ అనుభవించాడు. తన జీవితంలో ఎక్కువ భాగం అందులోనే గడిపాడు. అందువల్లే అది అంటే అతనికి అంత గౌరవం. సంతోషం కలిగినప్పుడు సంబరపడ్డాడు. కష్టం కలిగినప్పుడు ఒంటరిగా అందులో కూర్చుని బాధపడ్డాడు. తన కష్టసుఖాలనెరిగిన తల్లిలాంటిది ఆ గుడిసె.

నీళ్లలో కాళ్లు పెట్టగానే గలగలమన్నాయి నీళ్లు. చేపల వేటకు వచ్చి, వలపన్నిఉన్న వెంకడు తిరిగి చూశాడు, 'ఎవరా?' అని. మసకచీకట్లో మనిషి సరిగా కనిపించలేదు. 'ఎవరోలే మనకెందుకు?' అనుకున్నాడేమో మళ్లీ తన చేపలవేట ధ్యాసలో పడ్డాడు, తల వంచుకుని.

ఇంటివద్దకు వచ్చాడు తొందరగా. తలుపు సందులో నుండి లోపలకు చూశాడు. దీపం వెలుగుతూనే ఉంది, గుడ్డిగా. ఆ దీపం కాంతిలో తన కూతురు నిద్రిస్తూంది. మెల్లిగా తలుపు తీశాడు. శబ్దం కాలేదు. లోపలికి వచ్చాడు. చలిగాలి తగిలిందేమో గౌరి కొద్దిగా కదిలింది నిద్రలో. మళ్లీ తలుపు మూశాడు. గౌరిని చూశాడు ఆ దీపం కాంతిలో. మగతగా నిద్రపోతూంది. ప్రభాకరం బలమైన బాహువుల్లో నలిగిన శరీరం ఇంకా అలసట తీరినట్టులేదు. కొద్దిగా ఆయాసం కనిపిస్తూనే ఉంది ఉచ్ఛ్వాస నిశ్వాసాలతో. నలిగిపోయిన నందివర్ధనంలా ఉంది గౌరి. కామరాక్షసి కోరలతో కొరకబడ్డ కోమలాంగి ఆమె. మళ్లీ వెనకటి ఆలోచనలు వచ్చాయి.

తమ వంశంలో ఎవరూ లేరు మానభంగం పొందిన మగువలు. ఈనాటికి తను ఈ పాపంకూడా కళ్లారా చూడవలసి వచ్చింది. అందుకే అన్నారు పెద్దలు ఆడపిల్లతండ్రి కావడం కన్నా అడివిలో చెట్టుకావడం మంచిదని. ఎంత బాధ్యతగలదీ తండ్రి పదవి! తెల్లవారి గౌరి ముఖం తానెట్లా చూడగలడు? ఈ సంఘానికి తానేమి సమాధానం చెప్పగలడు? సమాజం చూసే వెకిలి చూపులనుండి తానెట్లా తప్పించుకు తిరగగలడు? ఈ అవమానం భరిస్తూ ఎంతకాలం ఈ బడుగు జీవితాన్ని మొయ్యగలడు? భగవంతుడు నాకు ఏదీ లేకుండా చేసినవాడు ఈ ఆడపిల్లను కూడా లేకుండా చేసి ఉండకూడదా? ఈ బిడ్డ ఉండబట్టేగదా తనకీ దురవస్థ? ఏనాడు ఒకరికి భయపడి ఎరగని తాను ఈనాడు ఎవరిని చూచినా తప్పించుకు తిరగాలి. దేవుడికి కూడా లొంగని ఈ రంగడిక తల దించుకోవాలి. ఇదంతా ఈ గౌరి మూలంగా వచ్చిందేగా? అవును. అసలు దీనికంతకూ మూలకారణం ఈ గౌరి. దీన్ని చంపితే తనకేబాధా ఉండదు. తానొక పిచ్చివాడు. ప్రభాకరాన్ని చంపబోయాడు. తానే చావబోయాడు. కాని— అసలు కథకంతా మూల కారణం కళ్లముందు పెట్టుకుని కాలం అంతా వృథా చేశాడు. ఒక్కవేటుతో ఈ గౌరిని పొడిచి, తెల్లవారేటప్పటికి మాయం చేస్తే! అప్పుడు ఈ సంఘానికి తాను భయపడవలిసిన అవసరమేముంది?

కత్తి తీశాడు. ముందుకు వంగాడు, గౌరి ముఖం దగ్గిరికి. ఒక్కసారి గుడ్డివెలుగులో ఆమె ముఖం చూశాడు, ఇది ఆఖరుసారి అనుకుని. ఇదివరకటి ప్రశాంతత, స్వచ్ఛత ఆమెలో మాయమైనాయి. కళ్లు బరువుగా మూతలు పడిఉన్నాయి. మైలపడిన రక్తపు మరకలు నల్లగా ఏర్పడ్డాయి ముఖంమీద. చంద్రబింబంలాంటి ఆ ముఖంమీదకు మబ్బు కమ్మినట్టుగా పడిఉన్నాయి నల్లని తలవెంట్రుకలు. చంద్రునిలాగే ఆమెకు మాయని మచ్చ ఏర్పడింది. ప్రశాంతమైన సరస్సులాంటి ఆమె జీవితంలో ఒక మట్టిగడ్డ పడి మలినం చేసింది. కోరికలనే కలవపూలు, ఆశలనే ఆకులు అన్నీ అలల తాకిడికి అడుక్కిపోయాయి. మత్తుగా నిద్రపోతూంది. ఆలస్యమైతే మేలుకుంటుందేమో! తనపనికి భంగం కలగవచ్చు. పువ్వు ఉంటేనే తుమ్మెదల రొద. ఆ పువ్వునే తుంచేస్తే? తన కే గోల ఉండదు. కత్తి మాత్రం కరుగ్గా ఉంది. చెయ్యి ఎత్తాడు పొడవడానికి నిశ్చయించుకుని.

కాని ఆలోచన. ఛీ, తానెంత కఠినాత్ముడు! కన్న కూతురిమీద కత్తి ఎత్తిన కఠినుడు తాను! తనకంటె పశువు మేలనిపించింది అతనికే. తనలోని మానవత్వం మాయమైనదేమో! తనను చూసి అసహ్యించుకుని, తననుండి దూరమై ఉంటుంది. లేకుంటే తనను ఈ పని చెయ్యనిచ్చేదా! అవును. తనకు అన్నీ దూరమైపోయాయి. తను పాపాత్ముడు. తన హృదయమే పాషాణమైపోయింది! లేకుంటె ఈరోజు రాత్రి "నాన్నా! నాకు భయం వేస్తూంది. నీపక్కన పడుకుంటాను నాన్నా" అని తన పక్కన పడుకున్న కన్న బిడ్డను కత్తితో పొడవబోయిన తాను పాషాణంకాక మరేమిటి? తానున్నానన్న ధైర్యంతో తనను నమ్మిన తన బిడ్డమీద కసాయివాడిలా కత్తి ఎత్తాడు. తన భార్య చనిపోతూ "ఏమండీ! అమ్మాయి ఆడే వచ్చీరాని ఆటలు, ముద్దుగొలిపే మాటలు చూచే, వినే భాగ్యం నాకు లేదు. మీరు విసుక్కోకుండా అమ్మాయిని కంటికి రెప్పలా కాపాడి, పెంచి, పెద్దదాన్ని చేసి, నాతల్లికి మంచి సంబంధం చూసి పెళ్లి చెయ్యండి. అప్పుడే నా ఆత్మ శాంతిస్తుంది" అని అన్న మాటలు జ్ఞప్తికి వచ్చాయి.

"సుబ్బులూ! నీ ఆత్మకు శాంతి కలిగించవలిసిన వాడిని, నీ ఆత్మను సంక్షోభపెట్టబోయిన దుర్మార్గుణ్ణి నేను. నీ బిడ్డను చంపబోయిన నీచుణ్ణి నేను. నన్ను క్షమించు" అని పెద్దగా ఏడ్చాడు, కళ్లవెంబడి నీళ్లు బొటబొటా కార్చుకుంటూ. కన్నీళ్లు ముఖంమీద పడగానే ఉలిక్కిపడి లేచి, ఏడుస్తున్న తండ్రిని చూచి గౌరి "ఏమిటి, నాన్నా! ఏమిటలా ఉన్నావు? ఏం జరిగింది?" అని అడిగింది, అర్థంగాక అమాయికంగా. తాను తేరుకుని "ఏమీ లేదమ్మా! ఏదో జ్ఞాపకానికి వచ్చి అలా కన్నీళ్లు పెట్టుకున్నాను" అన్నాడు తడబడుతూ. కత్తి దాచి.



తయారౌతున్న సున్నం

ఫోటో—పి. వి. రామదాస్ (కాకినాడ-3)

ఇంతలో కోడి కూసింది ఊళ్లో. తెల్లవారబోతూంది. "నా విషయానికేనా, నాన్నా, నీవింత బాధ పడటం?" అని అడిగింది గౌరి అమాయికంగా. "లేదమ్మా, లేదు! మీ అమ్మ జ్ఞాపకానికి వచ్చింది. అంతే!" అని సమాధానపరిచాడు. "అమ్మా! గౌరీ! పదమ్మా! తెల్లవారేటప్పటికి ఈ ఊరు వదిలిపెట్టి వెళ్లిపోవాలి!" అని తొందర చేశాడు. గౌరికి అర్థం కాలేదు, ఇంత అకస్మాత్తుగా ఈ అర్ధాంతరపు ప్రయాణం ఏమిటా అని. కాని తండ్రి కంగారుచూచి ఎదురు ప్రశ్న వేయలేకపోయింది. ఇద్దరు బయటికి వచ్చారు. రంగన్న ఇంటికి నిప్పంటించాడు. భగభగమని మంటలు రేగాయి, ఎర్రగా కోపంగా బుసలుకొడుతూ. "ఏమిటి నాన్నా ఇది?" అడిగింది గౌరి ఆశ్చర్యపోయి. "మన పాపాలన్నీ పటాపంచలు కావాలమ్మా! మన వెంబడి తీసుకుపోలేని పాతకాన్ని ఇక్కడే తగలబెట్టాలి. తెల్లవారేటప్పటికి లోకం దృష్టిలో మనం పరలోకగతులం. కాని మనం మాత్రం పరాజితులం" అన్నాడు దీర్ఘంగా వివరిస్తూ. "ఇప్పుడెక్కడికి వెళదాం నాన్నా?" అడిగింది గౌరి. "మానవత్వానికి విలువ, మంచితనానికి చోటు ఉన్నదగ్గిరికి" అని వేదాంతిలా సమాధానం చెప్పాడు. గౌరికేమీ అర్థం కాలేదు అప్పటికీ. గౌరి చెయ్యి పట్టుకుని మెల్లిగా నడిపించుకుంటూ తీసుకువెళ్లాడు రంగన్న. గౌరి తండ్రిని అనుసరించింది యాంత్రికంగా. లోకాన్ని కమ్మిన నల్లని చీకటిని నాశనం చేస్తూ ఉదయిస్తున్నాడు సూర్యభగవానుడు. తమనుకూడా నల్లగా ఉన్నందున చీకటి అని పొరపడి నాశనం చేస్తాడేమోనని భయపడ్డాయేమో కాకులు "కావు, కావు" మని ఆర్తనాదం చేస్తున్నాయి కాపాడమని దీనంగా. 'లోకంలోని గాఢాంధకారాన్ని మాయం చెయ్యగల సూర్యుడు, తన గుండెల్లో కమ్మిన చీకటిని దూరం చెయ్యగలడా? తన హృదయమే ఒక చీకటి గుహ. అందులో తేజోమూర్తి భానుడు కూడా ప్రవేశించలేడు' అనుకున్నాడు. ఊరి పొలిమేర దాటేటప్పటికి సూర్యోదయం అయింది. సూర్యుడు ఎర్రటి కాంతితో లోకం అంతా చూస్తున్నాడు. ఆ అరుణబింబంవైపు చూశారు తండ్రీ బిడ్డలిద్దరూ. సూర్యుడు కూడా వారిని కన్నెర్రచేసి చూస్తున్నట్లనిపించింది సంఘంలాగనే. ఒక్కక్షణం ఆగారు. ఒక్కసారి వెనక్కి తిరిగి ఊరివైపు చూశారు ఆఖరుసారిగా. ఊరు కనుమరుగైంది. మళ్లీ ప్రయాణం సాగిస్తూ అడుగు ముందుకు వేశారు ఈ అనంతవిశ్వంలోకి. ★